**జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యవర్తనములు, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.**

**ప్రస్తుతం: శ్రీ డి.మధుసూధనరావు, యం.ఎ., బి.ఇడి.,**

**ఆర్.సి.నెం.స్పెషల్/డిఇఒ/2016** — దీ.17-06-2016

**విషయం:-** విద్య - సెకండరీ విద్య - పాఠశాల మౌలిక వసతులు, స్వచ్ఛ విద్యాలయ - తనిఖీ కమిటీలు.

సూచిక:- వీడియో కాన్ఫరెన్స్ తేది.16-06-2016 గౌ॥శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, మానవ వనరుల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ వారి సూచనలు.

---xxx---

పై సూచిక ద్వారా పాఠశాల మౌలిక వసతులు మరియు స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంలో భాగంగా జూలై మొదటి వారంలో గౌ॥శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, మానవ వనరుల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ వారు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మరియు పాఠశాల విద్య కమీషనర్ వారు 3 రోజుల పాటు జిల్లా నందు పర్యటించి దిగువ పేర్కొన్న అంశములపై పరిశీలన గావించెదరు.

ఈ సందర్భముగా పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు, సముదాయ జాయింటు సెక్రటరీ మరియు సి.ఆర్.పి.లు మండల పరిధిలో గల ప్రక్క కాంప్లెక్స్‌లోని అన్ని పాఠశాలలయందు ఈ క్రింద పేర్కొన్న అంశములపై ది.23-06-2016వ తేదీ నుండి ది.28-06-2016వ తేదీ వరకు పరిశీలించి వారి నివేదికను సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు అందజేయవలసినదిగా ఆదేశించడమైనది.

**<u>తనిఖీ చేయు అంశములు</u>**

1. త్రాగు నీరు, 2. మరుగుదొడ్లు, 3. వంట గదులు, 4. రన్నింగ్ వాటర్, 5. పరిశుభ్రత, 6. కిచెన్ గార్డెన్, 7.స్కూలు నర్సరీ, 8. పరిసరాలు-పచ్చదనం, 9. పాఠశాల రంగులు, వైట్‌వాష్, 10. బోధనోపకరణాలు, 11.శానిటేషన్ వర్కర్, 12. మధ్యాహ్న భోజనం, 13. ఇంకుడు గుంటలు, 14. పాఠ్య పుస్తకాలు, 15. యూనిఫామ్స్, 16. స్కూలు అసెంబ్లీ, 17. తరగతి గది అలంకరణ, 18. పాఠశాల అలంకరణ, 19. పాడుబడిన భవనాలు, 20. లైబ్రరీ, ల్యాబ్, 21. కాంపౌండ్ వాల్స్, 22. విద్యుదీకరణ, 23. గోడ పత్రిక, 24. ఫిర్యాదుల పెట్టె, 25. పోస్టుబాక్సు.

**<u>కమిటీ సభ్యులు</u>**

1. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు
2. కాంప్లెక్స్ కార్యదర్శి
3. సి.ఆర్.పి. / కాంప్లెక్స్ పరిధిలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులు

కావున జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో అవసరమైన చిన్న చిన్న రిపేర్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పాఠశాల అలంకరణ మొదలగు అంశాలతో ది.22-06-2016వ తేదీ నాటికి సిద్ధం చేసుకొనవలెను. దీనికి అవసరమైన ఖర్చులకోసం పాఠశాలలో ఉన్న నిధులను వినియోగించుకొనుటకు అనుమతించడమైనది.

కావున జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు మరియు మండల విద్యాశాఖాధికారులు, తమ పరిధిలో అన్ని కాంప్లెక్స్ కమిటీలను ఏర్పరచి తమ పరిధిలోని అన్ని పాఠశాలలను తనిఖీ చేసి కార్యక్రమ అమలు నివేదికను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయమునకు ది.29-06-2016 నాటికి సమర్పించవలసినదిగా ఆదేశించడమైనది.

జిల్లా విద్యాశాఖాధికారి,
పశ్చిమ గోదావరి జిల్లా.

కాపీ టు
జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులకు మరియు ఉప విద్యాశాఖాధికారులకు.
ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షా అభియాన్, పశ్చిమ గోదావరి, ఏలూరు.
కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, పశ్చిమ గోదావరి, ఏలూరు.
ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్య, కాకినాడ వారికి.
కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి,
ప్రిన్సిపల్ సెక్రటరీ, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి.
గౌరవ మానవ వనరుల అభివృద్ధిశాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి.